




# కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )






Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 220 | మంగళవారం 12- ఆగష్టు 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

# అప్పులపై రేవంత్ చెబుతున్నవన్నీ అబద్ధాలే..

- రేవంత్ ఆరోపణలపై కేంద్రం క్లారిటీ: బీఆర్ఎస్ అప్పు కేవలం రూ.3.5 లక్షల కోట్లు!
- అప్పులపై రేవంత్ చెబుతున్నవి పచ్చి అబద్ధాలు
- తెలంగాణ అప్పుల కంటే ఆస్తులే ఎక్కువ: కేంద్ర గణాంకాలను చూపిన కేటీఆర్
- బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక క్రమశిక్షణ ఉంది
- అవాస్తవ ప్రచారం మానండి, వాస్తవాలు మాట్లాడండి
- ఆస్తుల పెరుగుదలతో బీఆర్ఎస్ సామర్థ్యం నిరూపితమైంది
- ఒక్క ప్రాజెక్ట్ లేకుండానే రూ.1.5 లక్షల కోట్ల అప్పు చేశారా? రేవంత్ ను ప్రశ్నించిన కేటీఆర్



**న్యూస్ డెస్క్, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** కేసీఆర్ ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పు చేసిందని పిచ్చోడిలా గాయి గాయి చేసిన రేవంత్ రెడ్డి చెంప ఛెల్లుమనేలా కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు ఆరోపిస్తున్నట్టుగా తమ హయాంలో రాష్ట్ర అప్పు 8 లక్షల కోట్లు కాదని, కేవలం 3.5 లక్షల కోట్లు మాత్రమే అన్న నిజాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వమే ఒప్పుకుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల విషయంలో రేవంత్ రెడ్డి అండ్ గ్యాంగ్ చేసిన ఆరోపణలు పచ్చి అబద్దాలన్న సంగతి పార్లమెంట్‌లో ఇవాళ నిరూపించబడిందని పేర్కొన్నారు. గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి రూ. 8 లక్షల కోట్ల అప్పులంటూ నిరాధార ప్రచారానికి దిగిన రేవంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ముఖం ఎక్కడ పెట్టుకుంటారని కేటీఆర్ ప్రశ్నించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం తలకు మించిన అప్పులు చేయలేదని కేటీఆర్ తెలిపారు. తాము అధికారం నుంచి దిగిపోయిన తర్వాత అంటే 2024 మార్చి 31 నాటికి తెలంగాణ ప్రభుత్వ అప్పు రూ. 3,50,520.39 కోట్లు మాత్రమేనని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ అనవసరంగా అప్పులు చేయలేదని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలకే కాకుండా, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ఆస్తుల సృష్టి కోసమే తెచ్చిన అప్పులను ఉపయోగించిందని వివరించారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు వివిధ మౌలిక సదుపాయాల కల్పన కోసం ఆ నిధులను ఖర్చు చేసిందన్నారు. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణ, సమర్థతతోనే రాష్ట్రం వేగంగా పురోగమించిందని కేటీఆర్ స్పష్టం చేశారు.

**అప్పుల కంటే ఆస్తుల విలువ ఎక్కువ**

బీఆర్ఎస్ ప్రభుత్వం తెలివిగా ఆర్థిక నిర్వహణ చేసిన సంగతి కేంద్రం ఇచ్చిన నివేదికతో తెలుస్తుందని కేటీఆర్ అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ అప్పులు రూ. 3,50,520.39 కోట్లు అయితే, అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆస్తుల విలువ రూ. 4,15,099.69 కోట్లుగా ఉందని తెలిపారు.

## గొప్ప ఆశయంతో ఆ స్కీమ్‌ను కొనసాగిస్తున్నాం మంత్రి పొన్నం



**న్యూస్ డెస్క్, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** ప్రజాభవన్‌లో సింగరేణి ఆధ్వర్యంలో మెయిన్స్‌కు ఎంపికైన 180 మందికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సివిల్స్‌కు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఎంతో కొంత సాయం చేస్తే వారు లక్ష్యం సాధించేందుకు ఉపయోగపడుతుందని ఆలోచన చేసినట్లు చెప్పారు.

## దేశానికి సరిపడా ఆయిల్‌పామ్ పండించే శక్తి తెలంగాణ రైతులకు ఉంది : మంత్రి తుమ్మల



## బనకచర్లపై మరోసారి బీఆర్ఎస్ వాయిదా తీర్మానం



**న్యూస్ డెస్క్, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** బనకచర్ల ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ఎంపీలు మరోసారి రాజ్యసభలో వాయిదా తీర్మానం ఇచ్చారు. అనుమతులేవీ లేకుండానే ఏపీ ప్రభుత్వం నిర్మించే బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని వాయిదా తీర్మానంలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు. రాజ్యసభలో బీఆర్ఎస్ పార్టీ తరపున సురేశ్ రెడ్డి తీర్మానం నోటీసు ఇచ్చారు. సభా కార్యకలాపాలు వాయిదా వేసి... బనకచర్లపై చర్చించాలన్న బీఆర్ఎస్ ఎంపీలు కోరారు. ఇప్పటికే ఓసారి సభలో బనకచర్లపై వాయిదా తీర్మానం ఇచ్చిన సంగతి తెలిసిందే.

## పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై తుది నిర్ణయం స్పీకర్‌దే: మంత్రి శ్రీధర్ బాబు



**న్యూస్ డెస్క్, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై తుది నిర్ణయం స్పీకర్?దేనని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. సోమవారం కరీంనగర్ జిల్లాలో పర్యటించారు మంత్రి శ్రీధర్ బాబు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని తెలిపారు. మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని చెప్పారు.

## నా మంత్రి పదవిని వాళ్లు అడ్డుకున్నారు..



**న్యూస్ డెస్క్, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి హామీపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామంటూ హామీ ఇచ్చిన మాట నిజమేనని ఆదివారం ఓ న్యూస్ ఛానల్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ క్లారిటీ ఇచ్చారు. భట్టి చేసిన వ్యాఖ్యలపై తాజాగా రాజగోపాల్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఎక్స్ వేదికగా మరో సంచలన ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాకు మంత్రి పదవి ఇస్తామన్న హామీని అమలు చేయకుండా రాష్ట్ర ముఖ్య నేతలు అడ్డుకుంటూ, అవమానిస్తున్న వాస్తవాన్ని మీడియా ద్వారా ప్రజలకు వివరించిన మీకు ధన్యవాదాలు.. అని పేర్కొన్నారు.

## మీరు నిజంగా రామ భక్తులైతే ఓటర్ల లిస్టును బయటపెట్టండి



**న్యూస్ డెస్క్, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** బీజేపీ నాయకులు నిజంగా రామ భక్తులైతే.. ఎన్నికల కమిషన్ ద్వారా ఓటర్ల లిస్టును బయట పెట్టాలని మంత్రి సీతక్క సవాల్ చేశారు. అప్పుడు దొంగ ఓట్లు ఎన్ని అసలు ఓట్లు ఎన్నో తేలిపోతుంది.. కాని బీజేపీ ఆ పని చేయదని విమర్శించారు. సోమవారం పార్లమెంట్ ఆవరణలో రాహుల్ గాంధీ,కాంగ్రెస్ నేతల అరెస్టును మంత్రి సీతక్క ఖండించారు. ఈ సందర్భంగా ములుగులో మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. బీజేపీపై నిప్పులు చెరిగారు. రామ రాజ్యం అంటే దొంగ ఓట్లతో దొడ్డిదారిన అధికారంలోకి రావడమా? అని ప్రశ్నించారు. జై శ్రీరామ్ నినాదాలిస్తూ ప్రజా తీర్పును మార్చి పదవులు పొందడమా? అని నిలదీశారు.

## సెప్టెంబర్1 నుంచి ఎయిర్ ఇండియా విమానాలు రద్దు..




**న్యూస్ డెస్క్, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** ఎయిర్ ఇండియా విమాన సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది..సెప్టెంబర్ 1 నుంచి ఢిల్లీ నుంచి వాషింగ్టన్ వెళ్లే అన్ని విమానాలను రద్దు చేసింది. ఈ క్రమంలో సెప్టెంబర్ 1 తర్వాత బుక్ అయిన అందరు ప్రయాణికులను ఎయిర్ ఇండియా కాంటాక్ట్ చేస్తుంది. అయితే ఎయిర్ ఇండియా టొరంటో, వాంకోవర్ సహా మరో ఆరు ఉత్తర అమెరికా నగరాలకు నాన్-స్టాప్ ఫ్లైట్స్ కొనసాగిస్తున్నట్లు సంస్థ తెలిపింది. బోయింగ్ 787-8 విమానాల రెట్రోఫిట్ ప్రోగ్రాం..ప్రయాణికుల్లో సర్వీస్ లెవల్ మెరుగుపరిచే దిశగా ఎయిర్ ఇండియా తన 26 బోయింగ్ 787-8 విమానాలను సీటింగ్, ఇంటీరియర్ వంటి అడ్వాన్స్‌డ్ కేబిన్ రెట్రోఫిట్ చేస్తోంది.

## ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. సమాజానికి అందించే బాధ్యత!



**న్యూస్ డెస్క్, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదని, సమాజానికి అందించే ఓ బాధ్యత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మానవ వనరులు అత్యంత బలమైన పెట్టుబడి అని, మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. గతేడాది అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారని, 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలన్నారు. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం జరిగింది.



## టాలీవుడ్ సంక్షోభంపై ఏపీ ప్రభుత్వంతో చర్చలు

**న్యూస్ డెస్క్, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** టాలీవుడ్‌లో గత కొన్ని రోజులుగా నెలకొన్న సంక్షోభంపై తెలుగు సినీ ప్రముఖులు రెండు రాష్ట్రాల ప్రభుత్వాలను సంప్రదిస్తున్నారు. 30 శాతం వేతనాల పెంపు కోసం సినీ కార్మికులు చేపట్టిన సమ్మె కారణంగా అన్ని షూటింగ్‌లు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో పలువురు అగ్ర నిర్మాతలు ఆంధ్రప్రదేశ్ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్‌తో భేటీ అయ్యారు. ప్రస్తుతం టాలీవుడ్ లో నెలకొన్న పరిణామాలను, సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

## ప్రజాపాలన అంటే ఇదేనా..?

**న్యూస్ డెస్క్, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** జగిత్యాలలో జరిగిన దారుణ ఘటనపై తెలంగాణ ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో గోడు చెప్పుకోవడానికి వచ్చిన ఓ దివ్యాంగుడిని, కలెక్టర్ ఎదుటే కానిస్టేబుల్ ఈడ్చి, అతని వీల్‌చైర్ నుంచి కింద పడేసి లాక్కెళ్లిన ఘటనపై ఆమె స్పందించారు. ఎక్స్ వేదికగా ఎమ్మెల్సీ కవిత ఈ సంఘటనను "ప్రజాపాలన అంటే ఇదేనా?" అని ప్రశ్నించారు .



## పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై తుది నిర్ణయం స్పీకర్‌దే : మంత్రి శ్రీధర్ బాబు

**న్యూస్ డెస్క్, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై తుది నిర్ణయం స్పీకర్?దేనని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. సోమవారం కరీంనగర్ జిల్లాలో పర్యటించారు మంత్రి శ్రీధర్ బాబు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని తెలిపారు. మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని చెప్పారు.

ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిట్ దర్యాప్తు చేస్తోందన్నారు. ఈ కేసులో ఎవరెవరిని విచారణకి పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని పేర్కొన్నారు. మా మేనిఫెస్టోలోనే కాళేశ్వరంపై జ్యూడిషనల్ ఎంక్వైరీ కమిషన్ వేస్తామని చెప్పాం.. చెప్పినట్లుగానే కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. 42% బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి, కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని తెలిపారు. రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు బీసీ బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం జంతర్ మంతర్ వద్ద నిరసన దీక్షకు బీజేపీ ఎందుకు మద్దతు తెలపలేదు..? ఆ పార్టీ ఎంపీలు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. అలాంటిది ఈరోజు బీసీల గురించి ప్రతిపక్షాలు మాట్లాడితే నమ్ముతారా అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లతోనే ముందుకు పోతామని స్పష్టం చేశారు.

## నా మంత్రి పదవిని వాళ్లు అడ్డుకున్నారు.. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మరో సంచలన ట్వీట్

**న్యూస్ డెస్క్, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి హామీపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామంటూ హామీ ఇచ్చిన మాట నిజమేనని ఆదివారం ఓ న్యూస్ ఛానల్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ క్లారిటీ ఇచ్చారు. భట్టి చేసిన వ్యాఖ్యలపై త్జాజాగా రాజగోపాల్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఎక్స్ వేదికగా మరో సంచలన ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాకు మంత్రి పదవి ఇస్తామన్న హామీని అమలు చేయకుండా రాష్ట్ర ముఖ్య నేతలు అడ్డుకుంటూ, అవమానిస్తున్న వాస్తవాన్ని మీడియా ద్వారా ప్రజలకు వివరించిన మీకు ధన్యవాదాలు.. అని పేర్కొన్నారు.

నాకు మంత్రి పదవి ముఖ్యం కాదు.. ప్రజలు తమకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కార్ అమలు చేయాలని, అవినీతి రహిత పాలన అందించాలని కోరుతున్నట్లు తెలిపారు. తెలంగాణ సమాజ ఆకాంక్షలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండాలని ఆశించారు. కాగా, గత కొన్ని రోజులుగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి అంశం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ నేపథ్యంలో కోమటిరెడ్డి బ్రదర్స్ మధ్య గ్యాప్ పెరినట్లు ప్రచారం జరుగుతోంది. ఒకే ఫ్యామిలీ నుంచి ఇద్దరికి మంత్రి పదవులు ఇవ్వడం కష్టమని హైకమాండ్ సంకేతాలు ఇచ్చినట్లు సమాచారం.

## టాలీవుడ్ సంక్షోభంపై ఏపీ ప్రభుత్వంతో చర్చలు..



**న్యూస్ డెస్క్, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** టాలీవుడ్‌లో గత కొన్ని రోజులుగా నెలకొన్న సంక్షోభంపై తెలుగు సినీ ప్రముఖులు రెండు రాష్ట్రాల ప్రభుత్వాలను సంప్రదిస్తున్నారు. 30 శాతం వేతనాల పెంపు కోసం సినీ కార్మికులు చేపట్టిన సమ్మె కారణంగా అన్ని షూటింగ్‌లు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో పలువురు అగ్ర నిర్మాతలు ఆంధ్రప్రదేశ్ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్‌తో భేటీ అయ్యారు. ప్రస్తుతం టాలీవుడ్ లో నెలకొన్న పరిణామాలను, సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

నిర్మాతల విజ్ఞప్తి..

మంత్రి దుర్గేశ్‌తో సమావేశం అనంతరం నిర్మాతలు మీడియాతో మాట్లాడుతూ థియేటర్ల యజమానులు ఎదుర్కొంటున్న నష్టాలను తగ్గించడానికి ప్రత్యేక విధానాలు రూపొందించాలని కోరినట్లు తెలిపారు. ముఖ్యంగా, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని, అలాగే సినీ రంగాన్ని ఒక ప్రత్యేక పరిశ్రమగా గుర్తించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధికి సూచనలు ఇస్తూ, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. ఈ సమస్యల పరిష్కారానికి నిర్మాతలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అపాయింట్‌మెంట్ కోరినట్లు నిర్మాతలు తెలిపారు. మంత్రి దుర్గేశ్ ఈ అపాయింట్‌మెంట్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారని, త్వరలోనే వారిని కలుస్తామని వెల్లడించారు.

మంత్రి దుర్గేశ్ హామీలు నిర్మాతల భేటీ అనంతరం మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ టాలీవుడ్‌లో నెలకొన్న పరిస్థితులపై చర్చించడానికి నిర్మాతలు వచ్చారు. ప్రస్తుత ఆందోళన నేపథ్యంలో కార్మికులు, నిర్మాతల ఇద్దరి అభిప్రాయాలను వింటాం అని పేర్కొన్నారు. ఈ సమస్యపై ఫెడరేషన్, ఫిల్మ్ ఛాంబర్ సామరస్యంగా మాట్లాడుకోవాలని సూచించారు. అవసరమైతే, ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి చర్చిస్తామన్నారు. ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎవరైనా ఏపీలో స్టూడియోలు, రీ రికార్డింగ్ థియేటర్లు నిర్మించడానికి ముందుకు వస్తే ప్రభుత్వం తరపున అన్ని రకాల సహకారాలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## గొప్ప ఆశయంతో ఆ స్కీమ్‌ను కొనసాగిస్తున్నాం : మంత్రి పొన్నం ఆసక్తికర వ్యాఖ్యలు



**న్యూస్ డెస్క్, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** ప్రజాభవన్‌లో సింగరేణి ఆధ్వర్యంలో మెయిన్స్‌కు ఎంపికైన 180 మందికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సివిల్స్‌కు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఎంతో కొంత సాయం చేస్తే వారు లక్ష్యం సాధించేందుకు ఉపయోగపడుతుందని ఆలోచన చేసినట్లు చెప్పారు. సివిల్స్ సాధించేందుకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అన్నివిధాలా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అభ్యర్థులకు మనో ధైర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వరుసగా రెండో సంవత్సరం ఈ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. మెయిన్స్‌కు ఎంపికైన 180 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అందిస్తున్నామన్నారు. ఇంటర్వ్యూకు ఎంపికైన వారికి సైతం లక్ష ఆర్థిక సాయం, ఢిల్లీలో వసతులు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. మొదటి సంవత్సరం 148 మందికి ఆర్థిక సహాయం అందించగా పది మంది సివిల్ సర్వీసెస్‌కు ఎంపికయ్యారని వివరించారు. రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకం గొప్ప ఆశయంతో కొనసాగిస్తున్నామని.. ఈ పథకం సహాయంతో సివిల్స్‌లో విజయం సాధించి, పరిపాలన విభాగంలో అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ.. సివిల్స్‌కు ఎంపికైన తర్వాత కూడా ఉన్నత స్థాయికి చేరుకునేందుకు నిత్యం శ్రమించాలని పిలుపునిచ్చారు. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. పేద ఇంటి పిల్లలు కూడా సివిల్స్‌లో విజయం సాధించాలనే ఉద్దేశంతో సీఎం, డిప్యూటీ సీఎం మార్గనిర్దేశంలో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.

## మీరు నిజంగా రామ భక్తులైతే .. ఓటర్ల లిస్టును బయటపెట్టండి

మొదటి పేజీ తరువాయి

ప్రజా తీర్పును దొంగిలించి బీజేపీ దొడ్డిదారిన అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఆధారాలతో సహ బయటపెడితే బీజేపీ తట్టుకోలేక పోతుందని, అణిచివేతలను ఆయుధంగా ఎంచుకుని అరెటస్టులు చేయిస్తోందని మండిపడ్డారు.

హర్యానా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని అన్ని సర్వేలు చెప్పాయని గుర్తుచేశారు. ప్రజా తీర్పు అదే విధంగా ఉందని, కాని దొంగ ఓట్లతో ఫలితాలను బీజేపీ తారు మారు చేసిందని ఆరోపించారు. లక్షల సంఖ్యలో దొంగ ఓట్లను నమోదు చేసి అక్రమ పద్దతుల్లో గెలుస్తోందన్నారు. ఎన్నికల కమిషన్ తప్పులను రాహుల్ గాంధీ నిలదీస్తుంటే వారిని అరెస్టు చేస్తున్నారని అన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీ లాంటి కేంద్ర సంస్థలను జేబు సంస్థలుగా బీజేపీ మార్చుకుందని ఆరోపించారు. ఇప్పుడు ఎన్నికల కమీషన్ ను తన అధికారం కోసం వాడుకుంటోందన్నారు. ఓటు అనేది రాజ్యంగం కల్పించిన బలమైన ఆయుధం అని, కాని ఇప్పుడు ఆ ఆయుధాన్ని కూడా దొంగిలించి బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని మండిపడ్డారు.

## దేశానికి సరిపడా ఆయిల్‌పామ్ పండించే శక్తి తెలంగాణ రైతులకు ఉంది: మంత్రి తుమ్మల

**న్యూస్ డెస్క్, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** దేశానికి సరిపడా ఆయిల్‌పామ్ పండించే శక్తి తెలంగాణ రైతులకు ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అవకాశం కల్పిస్తే ఏదైనా సాధించే అన్నదాతలు ఇక్కడ ఉన్నారని చెప్పారు. మంత్రి సీతక్కతో కలిసి ములుగు జిల్లాలోని ఇంచర్లలో ఆయిల్‌పామ్ ప్రరిశ్రమకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరూ ఆయిల్‌పామ్, ఇతర హార్టికల్చర్ పంటలు వేయాలని సూచించారు. భవిష్యత్తులో అన్ని జిల్లాల్లో ఆయిల్‌పామ్ వేసుకునే అవకాశం కల్పిస్తామన్నారు. ఈ నెలాఖరుకు గానీ, సెప్టెంబర్ నెల మొదటి వారంలో గానీ సిద్దిపేట జిల్లా నర్మెట్టలో ప్రభుత్వం తరపున పెద్ద ఫ్యాక్టరీని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. " రాబోయే 4 సంవత్సరాల్లో అన్ని జిల్లాలకు ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీలు వస్తాయి. తద్వారా రైతులు ఇంకా 10 నుంచి 15 లక్షల ఎకరాలు పంట వేయాల్సిన అవసరం ఉంది. పంట మీ దగ్గరికే వచ్చి తీసుకెళ్తారు. వారం రోజుల్లో నగదు ఖాతాలో జమ అవుతుంది. ప్రభుత్వమే ధర ఫిక్స్ చేస్తుంది. ఈ పంటలో పురుగు మందులు వేయాల్సిన అవసరం లేదు. ఆయిల్‌పామ్‌లో లాభాలు సాధించే రైతులకు ప్రతిఒక్కరికీ కారు ఉంటుంది. వ్యవసాయం చేయడం వల్ల వచ్చే సంపాదన చూస్తే ఆనందం కలుగుతుంది. మరే ఇతర వాటిలో ఇది దక్కదు" అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

## బనకచర్లపై మరోసారి బీఆర్ఎస్ వాయిదా తీర్మానం

**న్యూస్ డెస్క్, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** బనకచర్ల ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ఎంపీలు మరోసారి రాజ్యసభలో వాయిదా తీర్మానం ఇచ్చారు. అనుమతులేవీ లేకుండానే ఏపీ ప్రభుత్వం నిర్మించే బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని వాయిదా తీర్మానంలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు. రాజ్యసభలో బీఆర్ఎస్ పార్టీ తరపున సురేశ్ రెడ్డి తీర్మానం నోటీసు ఇచ్చారు. సభా కార్యకలాపాలు వాయిదా వేసి.. బనకచర్లపై చర్చించాలన్న బీఆర్ఎస్ ఎంపీలు కోరారు. ఇప్పటికే ఓసారి సభలో బనకచర్లపై వాయిదా తీర్మానం ఇచ్చిన సంగతి తెలిసిందే.

ఇక ఆంధ్రప్రదేశ్‌కు అక్రమంగా నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుపై అధికార పార్టీ కాంగ్రెస్ సైలెంట్ గా ఉండడంతో.. బీఆర్ఎస్ పార్టీ పోరుబాట పట్టిన సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రయోజనాలను రేవంత్ రెడ్డి ఏపీ సీఎం దగ్గర తాకట్టు పెట్టి.. ఈ ప్రాంత రైతాంగానికి తీరని అన్యాయం చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. ఇప్పటికే బనకచర్ల వల్ల తెలంగాణకు జరిగే అన్యాయాన్ని బీఆర్ఎస్ పార్టీ పలు వేదికలపై సవివరంగా వివరించింది.

## అప్పులపై రేవంత్ చెబుతున్నవన్నీ అబద్ధాలే..

మొదటి పేజీ తరువాయి

అంటే, అప్పుల కంటే ఆస్తుల విలువ రూ. 64,579 కోట్లు ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. గత ఆరు ఆర్థిక సంవత్సరాలుగా (2018–19 నుండి 2023–24 వరకు) ప్రతి ఏటా తెలంగాణ అప్పుల కంటే ఆస్తుల విలువ రూ. 50 వేల కోట్లకు పైగా పెరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సమర్థతకు ఈ గణాంకాలే నిదర్శనం అన్నారు.

అప్పులు చేయడంలో కాంగ్రెస్ దూకుడు..ఆస్తులు పెంచడంలో మాత్రం వెనుకడుగు

బీఆర్ఎస్ ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేస్తుందని ఆరోపించిన రేవంత్ రెడ్డి.. తాను ముఖ్యమంత్రి అయిన మరు క్షణం నుంచే విపరీతంగా అప్పులు చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. 2023 డిసెంబర్ నుంచి అంటే అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వివిధ మార్గాల ద్వారా రూ. 1.5 లక్షల కోట్ల కంటే ఎక్కువ అప్పులు చేసినట్లు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అంగీకరించిన సంగతిని కేటీఆర్ గుర్తుచేశారు. ఒక్క కొత్త ప్రాజెక్టు కట్టకుండానే, హామీ ఇచ్చిన ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలుచేయకుండానే రేవంత్ ప్రభుత్వం ఇన్ని లక్షల కోట్లు అప్పు ఎందుకు చేసిందో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ ప్రభుత్వ అనాలోచిత, అస్తవ్యస్త ఆర్థిక నిర్వహణతో తెలంగాణ తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి కూరుకుపోతుందని మండిపడ్డారు.

రేవంత్ రెడ్డి వాస్తవాలు మాట్లాడాలి

బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు కేంద్రం ఇచ్చిన గణాంకాలపై ఏం సమాధానం చెబుతారని కేటీఆర్ ప్రశ్నించారు. నిజాలు తెలుసుకుని, నిరాధారమైన ఆరోపణలు మానుకుని, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పారదర్శకత లేని ఆర్థిక విధానాలను అవలంబిస్తూ, అప్పులను ప్రజల మీద మోపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా తమ పరిపాలన గురించి సమీక్షించుకోవాలన్నారు.

## ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. సమాజానికి అందించే బాధ్యత!

మొదటి పేజీ తరువాయి



ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

'మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వాళ్లకు ఎంతో కొంత సాయం అందించాలని మేం ప్రయత్నం చేస్తున్నాం. మొత్తం సాయం కాకపోయినా.. కొంత మీకు అండగా ఉండాలని అభయ హస్తం ఇస్తున్నాం. మెయిన్స్‌కు వెళ్తున్న వారికి లక్ష సాయం చేస్తున్నాం, కొంత కోచింగ్‌కి ఉపయోగ పడుతుందని ప్రభుత్వ ఆలోచన. లాస్ట్ ఇయర్ అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారు. 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలి. సివిల్ సర్వెంట్‌ల సమావేశాల్లో కొందరు ఐఏఎస్‌లను రోల్ మోడల్‌గా చెప్తారు. మాధవరావు, ఎస్ఆర్ శంకరన్ లాంటి వాళ్లను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటాం. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుంది. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. సమాజానికి అందించే బాధ్యత. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలి. అప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు సక్సెస్ అవుతాయి. మాకు ఎంత చేయాలి అని ఉన్నా.. ఐఏఎస్‌లలో నిబద్ధత లేకుంటే లక్ష్యం చేరుకోలేం. శంకరన్ లాంటి వాళ్లు సంక్షేమ శాఖల్లో పని చేశారు. మిషన్ లాగ పని చేస్తే.. ప్రజలు కూడా మిషన్ లాగే మర్చిపోతారు. సవాళ్లను అధిగమించి లక్ష్యం సాధించండి' అని డిప్యూటీ సీఎం భట్టి సూచించారు.

'స్కిల్ డెవలప్‌మెంట్ నుంచి.. ఇవాళ సివిల్స్‌కి వెళ్లే వారి వరకు అందరికీ ప్రభుత్వం సహకారం అందిస్తున్నాం. 55 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణ కి ఇప్పటికే టెండర్లు పిలిచాము. రైతు కొడుకు రైతే అవుతున్నాడు. మేము ఐదేళ్లు.. పదేళ్లు పదవుల్లో ఉంటాం. సివిల్స్ సాధించి మీరు ప్రజల సేవలో ఉండండి. కాన్ఫిడెన్స్‌తో సివిల్స్ ప్రిపేర్ అవ్వాలి. డిల్లీలో నా క్వార్టర్స్‌ను చదువుకునే వారికే ఇచ్చా. నా క్వార్టర్స్‌లో ఉండి చదువుకున్న ఇద్దరు ఇప్పుడు నా జిల్లాలోనే సర్వీసులో ఉన్నారు' అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.

## ప్రజాపాలన అంటే ఇదేనా..?



**న్యూస్ డెస్క్, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** జగిత్యాలలో జరిగిన దారుణ ఘటనపై తెలంగాణ ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో గోడు చెప్పుకోవడానికి వచ్చిన ఓ దివ్యాంగుడిని, కలెక్టర్ ఎదుటే కానిస్టేబుల్ ఈడ్చి, అతని వీల్‌చైర్ నుంచి కింద పడేసి లాక్కెళ్లిన ఘటనపై ఆమె స్పందించారు. ఎక్స్ వేదికగా ఎమ్మెల్సీ కవిత ఈ సంఘటనను "ప్రజాపాలన అంటే ఇదేనా?" అని ప్రశ్నించారు దీనిని అత్యంత దుర్మార్గమైన చర్యగా ఖండించారు. బాధ్యుడైన కానిస్టేబుల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాక, తన కళ్ల ముందే ఇంతటి ఘటన జరిగి కూడా స్పందించని జగిత్యాల కలెక్టర్‌పై కూడా చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## సెప్టెంబర్1 నుంచి ఎయిర్ ఇండియా విమానాలు రద్దు..

**న్యూస్ డెస్క్, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** ఎయిర్ ఇండియా విమాన సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది..సెప్టెంబర్ 1 నుంచి డిల్లీ నుంచి వాషింగ్టన్ వెళ్లే అన్ని విమానాలను రద్దు చేసింది. ఈ క్రమంలో సెప్టెంబర్ 1 తర్వాత బుక్ అయిన అందరు ప్రయాణికులను ఎయిర్ ఇండియా కాంటాక్ట్ చేస్తుంది. అయితే ఎయిర్ ఇండియా టొరంటో, వాంకోవర్ సహా మరో ఆరు ఉత్తర అమెరికా నగరాలకు నాన్–స్టాప్ ఫ్లైట్స్ కొనసాగిస్తున్నట్లు సంస్థ తెలిపింది.

బోయింగ్ 787–8 విమానాల రెట్రోఫిట్ ప్రోగ్రాం..ప్రయాణికుల్లో సర్వీస్ లెవల్ మెరుగుపరిచే దిశగా ఎయిర్ ఇండియా తన 26 బోయింగ్ 787–8 విమానాలను సీటింగ్, ఇంటీరియర్ వంటి అడ్వాన్స్‌డ్ కేబిన్ రెట్రోఫిట్ చేస్తోంది. దీంతో చాలా విమానాలను రద్దు చేశారు. ఈ ప్రోగ్రామ్ 2025 జూలైలో ప్రారంభమై 2026 చివరి వరకు కొనసాగుతుంది.

పాకిస్తాన్ గగనతలం మూసివేత కూడా విమానాల రద్దుకు ఓ కారణంగా చెప్పొచ్చు. భారత్, పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల మధ్య పాకిస్తాన్ ఎయిర్ బేస్ మూసివేయడం జరిగింది. దీంతో ఇంధనం ఖర్చు, ఆపరేషన్ టైంపెరిగింది.

ఢిల్లీ– వాషింగ్టన్ మార్గంలో సెప్టెంబర్ 1 తర్వాత బుక్ అయిన అందరు ప్రయాణికులను ఎయిర్ ఇండియా కాంటాక్ట్ చేస్తుంది. ప్రయణికులకు రెండు ప్రత్యామ్నాయ మార్గాలను చూపింది. యూఎస్ ఎయిర్ లైన్స్, ద్వారా న్యూయార్క్ , JFK న్యూయార్క్, EWR చికాగో, శాన్ ఫ్రాన్సిస్కో ద్వారా వన్ స్టాప్ కనెక్షన్లతో వెళ్లేందుకు అవకాశం కల్పించారు. లేదా పూర్తి డబ్బును వాపస్ ఇచ్చేందుకు ఎయిర్ ఇండియా సిద్దమైంది. చెక్–దు బ్యాగేజీ, సింగిల్–ఇటినరీ యథాతథంగా కొనసాగుతుంది.

ఎయిర్ ఇండియా టొరంటో, వాంకోవర్ సహా మరో ఆరు ఉత్తర అమెరికా నగరాలకు నాన్–స్టాప్ ఫ్లైట్స్ కొనసాగుతుంది. అంతర్జాతీయ ఆపరేషన్ అక్టోబర్ 1, 2025 నాటికి పూర్తి స్థాయిలో పునరుద్ధరించాలని CEO చెప్పారు. DGCA, IATA ఆడిటింగ్, భద్రతా ప్రమాణాలు ఖచ్చితంగా అమలులో ఉన్నాయి.

# విలన్లు క్లైమాక్స్‌లోనే అరెస్ట్ అవుతారు - మంత్రి వెంకట్ రెడ్డి

**న్యూస్ డెస్క్, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** మాజీ మంత్రి జగదీష్ రెడ్డి గురువును మించిన శిష్యుడని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. జగదీష్ రెడ్డి ఇంటర్నేషనల్ లీడర్ అని ఎద్దేవా చేశారు. ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. ఆయన మంత్రిగా ఉన్నప్పుడు కమిషన్లు ఎవరు ఇస్తే వాళ్ళ వెంట తిరిగేవారని విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌల్‌లో ఎకరం రూ.50 లక్షలు ఉంటే.. జగదీష్ రెడ్డి ఫామ్‌హౌస్‌లో ఎకరం రూ.40 కోట్లు ఉంటుందని చెప్పుకొచ్చారు.

జగదీష్ రెడ్డి గురువును మించిన శిష్యుడు..

జగదీష్ రెడ్డి ఫామ్‌హౌస్ 80 ఎకరాలతో కేసీఆర్ జేజమ్మ లెక్క ఉటుందని మంత్రి వెంకట్ రెడ్డి ఆరోపించారు. జగదీష్ రెడ్డి చేసిన అవనీతిపై విచారణ చేపిస్తున్నామని బాంబు పేల్చారు. కేసీఆర్ కంటే ఎక్కువ జగదీష్ రెడ్డి సంపాదించారని దుయ్యబట్టారు. త్వరలో అవినీతికి పాల్పడిన నాయకులు చిట్టా బయటకు తీస్తామని స్పష్టం చేశారు. అవినీతికి పాల్పడిన నాయకులు తప్పకుండా.. రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ అరెస్ట్ ఖాయం..

అనంతరం కేసీఆర్ అరెస్ట్‌పై వెంకట్ రెడ్డి సెటైరికల్‌గా స్పందించారు. సినిమాల్లో విలన్ల అరెస్టు క్లైమాక్స్ వరకు జరగదని తెలిపారు. విలన్లు ఫైనల్లోనే.. అరెస్ట్ అవుతారని గుర్తుచేశారు. అరెస్ట్ అనేది తమ పనికాదని.. పోలీసులు చూసుకుంటారని పేర్కొన్నారు. కేసీఆర్ చేసిన అవినీతి తెలిస్తే గుండె పలిగి చనిపోతారని విమర్శించారు. కాళేశ్వరం నివేదికతో కేసీఆర్ అస్సలు రంగు బయటపడిందని ధ్వజమెత్తారు. కేసీఆర్ ఎప్పుడు అరెస్ట్ అవుతారో చెప్పలేమని కానీ అరెస్ట్ మాత్రం ఖాయమని మంత్రి వెంకట్ రెడ్డి స్పష్టం



# ఓట్ల చోరీ'పై ప్రజల్లోకి వెళ్తాం

## డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్





**ఖమ్మం బ్యూరో, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం ఈ అంశాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సూత్రప్రాయ నిర్ణయం తీసుకున్నారు.బీజేపీ ఎలక్టోరల్ మోసాలకు పాల్పడుతోందని ఆరోపించారు. నియోజకవర్గాల్లో మరియు మండల స్థాయిలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్లకు యోచనలో ఉన్నట్లు తెలిపారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలం సంజీవరెడ్డి భవన్-ఖమ్మం లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను చూస్తున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఏ ఐ సి సి సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా, రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు వడ్డేబోయిన నరసింహారావు,జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయికుమార్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్, రాష్ట్ర మైనారిటీ నాయకులు బి యచ్ రబ్బానీ,ఖమ్మం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, బోజెడ్ల సతీష్ , నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్ దేవత్ శంకర్ నాయక్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, పల్లెబోయిన భారతి చంద్రం,రాపర్తి శరత్, ముక్తార్, కన్నం ప్రసన్న కృష్ణ గార్లు మరియు డివిజన్ అధ్యక్షులు శ్రేణులతో, మరియు మీడియా పాత్రికేయులు, ఫోటో గ్రాఫర్లతో కలిసి తిలకించారు. ఎన్నికల్లో బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఈ అంశాన్ని క్షేత్రస్థాయికి తీర్లుకెళ్తామని. ఇప్పటికే లోక్ సభలో ప్రతిపక్ష నేత మా రాహుల్ గాంధీ బీజేపీని, ఎన్నికల సంఘాన్ని తూర్పారబడుతున్నరు ఈ విషయ నేపథ్యంలో పార్టీ కేడర్ తోపాటు ప్రజ లకు కూడా దీనిపై అవగాహన కల్పించాలని టీపీసీసీ సూత్రప్రాయం గా నిర్ణయించింది. త్వరలోనే ఏఐసీసీ నుంచి అందే మార్గదర్శకాల ప్రకారం టి పి సి సి ఆదేశాల మేరకు కార్యాచరణ రూపొందిస్తామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్ గార్లు మరియు జిల్లా ముఖ్య నేతలు తెలిజేసినారు.

**ప్రజెంటేషన్లు.. శిక్షణ తరగతులు**

బీజేపీ ఓట్ల చోరీకి ఎలా పాల్పడుతోందన్న అంశాన్ని టి పి సి సి అదేశానుసారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా ప్రజలకు వివరించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ భావిస్తోంది. ఇందుకోసం టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అసెంబ్లీ నియోజకవర్గ, మండల స్థాయిల్లో ఎలాంటి కార్యక్రమాలను రూపొందించాలన్న విషయమై కసరత్తు చేస్తోంది. ప్రజెంటేషన్లకు తోడు కొత్త ఓటర్ల నమోదు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టి పి సి సి ఆధ్వర్యంలో అనుబంధ సంఘాలకు శిక్షణ తరగతులు నిర్వహించే అంశాన్ని కూడా పరిశీలిస్తోంది. ఓటర్ల నమోదు కార్యక్రమం పూర్తయ్యాక ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో డిజిటల్ ఓటరు జాబితా కోసం ఎన్నికల సంఘానికి ఎక్కడికక్కడ విజ్ఞప్తులు చేయడం ద్వారా వెంటనే ఓటరు జాబితాను పరిశీలించే అవకాశం ఉంటుందని భావిస్తోంది. అందుకు అనుగుణం గా కార్యాచరణ చేపట్టనుంది. 'బీజేపీ ఎలక్టోరల్ మోసాలకు పాల్పడి గెలుస్తోందనే విషయం అందరికీ తెలుసు. అయితే ఈ అంశాన్ని ఏ రాజకీయ పార్టీ కూడా సీరియస్ గా తీసుకోలేదు. ఇప్పుడు రాహుల్ గాంధీ గారు దీనిపై కొట్లాడదామని నిర్ణయించుకున్నారు. ఆయనకు మద్దతుగా టీపీసీసీ, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యక్రమాలు తీసు కోవాల్సి ఉంటుంది. ఖచ్చితంగా బీజేపీ సాగిస్తున్న ఎలక్టోరల్ మోసాలను ప్రజలకు వివరిస్తాం'అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు,



జిల్లా ముఖ్య నేతలు వెల్లడించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రజెంటేషన్ ప్రదర్శన: ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ గారు ఢిల్లీలో ఇచ్చిన ప్రజెంటేషన్ ను జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్ అనువదించి శ్రేణులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఓబీసీ సెల్ నాయకులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, కమతం రామకృష్ణ,బచ్చలికూర నాగరాజు,కాళంగి కనకరాజు, గడ్డం వెంకటయ్య, రజీ, జహీర్,మహమూద్, వసీం, జాని మియా, జాకీర్ హుస్సేన్, కంపాటి వెంకన్న, గౌస్,నారాయణ, శ్రీనివాస్, పర్వత శ్రీనివాస్, చల్లా ప్రతిభారెడ్డి, కొత్తపల్లి పుష్ప, ఊరుకొండ చంద్రిక, సుకన్య గార్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో జాతీయ నులి పురుగుల దినోత్సవం



ఖలీల్ పాషా, కెరటం న్యూస్ ప్రతినిధి జాతీయ నూలి పురుగుల దినోత్సవం అన్ని సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకి తప్పక అల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలని కామేపల్లి మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా ఉద్యాన అధికారి యం.వి.మధుసూదన్ అన్నారు. ఈరోజు జరిగిన కార్యక్రమం సందర్భంగా మద్దులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జగన్నాథ్ తండా, బాసిత్ నగర్, లాల్య తండా ప్రాథమిక పాఠశాల లలో జాతీయ నూలి పురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజాల్ మాత్రలు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక బోధన పద్ధతులు, కంప్యూటర్ విద్య, పుస్తకాలు, యునిఫారం వంటి సౌకర్యాలు కల్పిస్తుందని, పోషకాహార లోపం, రక్త హీనత లేకుండా, ఆరోగ్యవంత మైన పిల్లల కోసం అల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



### నాగమణి మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

## నాగమణి మృతి పార్టీకి తీరని లోటు - మాజీ ఎంపీ నామ



**ఖమ్మం టౌన్, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు, పార్టీ వ్యవస్థాపక కార్యకర్త నాగమణి ఆకస్మిక మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేయడం తో పాటు, మహిళా కార్యకర్తలకు మార్గదర్శకత్వం వహించిన వ్యక్తిగా నాగమణి గుర్తుండిపోతారని ఆయన పేర్కొన్నారు. ఆమె పార్టీ పట్ల చూపిన నిబద్ధత, సేవా భావం మరువలేనిదని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి కృషి చేసిన స్ఫూర్తిదాయక నాయకురాలిగా ఆమె నిలిచారని గుర్తు చేశారు. ఆమె మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## రాజీవ్ స్వగృహను పరిశీలించిన కలెక్టర్, టీఎన్జీఓస్ అధ్యక్షులు



**ఖమ్మం టౌన్, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి లోని రాజీవ్ స్వగృహ భవన సముదాయాన్ని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో పాటు స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎస్ ఈ భాస్కర్ రెడ్డి, ఈ ఈ నరేందర్ రెడ్డి, ఖమ్మం జిల్లా టీఎన్జీఓస్ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మరియు ఖమ్మం జిల్లా కి సంబంధించిన బిల్డర్స్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగస్తులకి ఈ గేటెడ్ కమ్యూనిటీని అందుబాటులోకి తీసుకురావడానికి ఉద్యోగ సంఘాలు చేస్తున్న కృషి ని కలెక్టర్ అభినందించడం జరిగింది.త్వరలో మున్నేరు రిటైనింగ్ వాల్ పూర్తి చేస్తామని, తద్వారా ఖమ్మం నగరానికి పడమర భాగం లో ఉన్న ఏదులాపురం మున్సిపాలిటి అత్యంత వేగం గా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ భవన సముదాయంనకు 60 ఫీట్ల రోడ్డు మంజూరు అయిందని పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.ఈ ప్రాజెక్ట్ దక్కించుకున్నాక ప్రభుత్వ ఉద్యోగులు ఏర్పాటు చేసుకొనే గేటెడ్ కమ్యూనిటీ నమూనా బ్రోచర్ ని అందుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తి వివరాలతో బ్రోచర్ని రూపొందించినందుకు అభినందించారు.



## జవహర్ లిఫ్ట్ మరో జాలి ముడి కాకూడదు

### మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేత కమల్ రాజు



**మధిర, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు ప్రెస్ మీట్ లో మాట్లాడారు. రెండు రోజుల కిందట శంకుస్థాపన చేసిన వంగవీడు జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మరో జాలముడి ప్రాజెక్ట్ కాకూడదని ఎద్దేవా చేశారు. స్వతంత్రం వచ్చిన దగ్గర నుండి 1983 వరకు రాష్ట్రాన్ని పాలించింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు. అప్పుడు నిర్లక్ష్యంగా మధిర నియోజకవర్గాన్ని వదిలేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది కాదా..అన్నారు. రైతులకు నీళ్లు అందిస్తే మేము సంతోషిస్తామన్నారు. సీతారామ ప్రాజెక్టును పూర్తిచేస్తే ఇటువంటి ఇరిగేషన్లు అవసరం లేదు.. ముందు సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాలేశ్వరం దండగన్నవారికి వంగవీటి జవహర్ ప్రాజెక్ట్ దండగ అనిపించడం లేదా? అన్నారు. కాలేశ్వరం కమిషన్ల కోసం అయితే వంగవీడు జవహర్ ప్రాజెక్ట్ దేనికోసం? అని ప్రశ్నించారు. ఎకరానికి 40వేలు ఖర్చు అయ్యే కాలేశ్వరం ప్రాజెక్టు దండగ అయితే మరి 630 కోట్లతో నిర్మించబోయే జవహర్ ప్రాజెక్టుకు ఎకరానికి రెండు లక్షల ఖర్చు అవ్వడం దండగగా కనిపించడం లేదా, జవహర్ ప్రాజెక్టులోకి నీళ్లు రావాలి అంటే వైరా రిజర్వాయర్ నీళ్లు కావాలి.. నీరు రావాలి అంటే పాలేరు ప్రాజెక్టులోకి సీతారాం ప్రాజెక్ట్ నీటిని నింపాలి ముందు డైలాగులు కొట్టే మంత్రులు సీతారాం ప్రాజెక్టును పూర్తి చేయాలి, మధిర నియోజకవర్గంలో జవహర్ లిఫ్టి ఇరిగేషన్ మరో జాలముడి, అండర్ డ్రైనేజ్ ప్రాజెక్టులలా కాకూడదు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈ విషయాన్ని గమనించి రైతులకు నీరు అందించేందుకు 630 కోట్ల ప్రాజెక్ట్ ను వెంటనే పూర్తి చేయాలి. ఈ మీడియా సమావేశంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తూరు నాగేశ్వరరావు, ఎర్రుపాలెం మాజీ జడ్పిటిసి శీలం కవిత, మధిర మండల టిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, రైతుబంధు మాజీ కన్వీనర్ చావా వేణుబాబు, ఎర్రుపాలెం మండల కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, శివాలయం కమిటీ మాజీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అప్పారావు, మాజీ కౌన్సిలర్ ఇక్బాల్, మహిళా మండల అధ్యక్షురాలు భోగ్యం ఇందిర, ఎర్రుపాలెం మాజీ మండల పార్టీ అధ్యక్షులు సేగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, భీమవరం మాజీ ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, వంగవీడు మాజీ సర్పంచ్ వీరారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఆళ్ల నాగబాబు, కందుకూరి నాగబాబు, కోటేశ్వరరావు, ఖురేషి, చీదిరాల రాంబాబు, గుగులోత్ కృష్ణ, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలస్తీనా ర్యాలీపై బీజేపీ ఆగ్రహం

**జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు.. చర్యలు తీసుకోవాలని డిమాండ్**
**మానవత్వం కాదు... మత-ఓటు రాజకీయాలే**
**పిల్లలను ర్యాలీల్లో వాడటం - జాతీయ జెండాకు అవమానం**
**మత రాజకీయాలకు చివరి హెచ్చరిక**
**బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఘాటు వ్యాఖ్యలు**



**ఖమ్మం కలెక్టరేట్, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** పాలస్తీనా సంఘీభావం పేరుతో ఇటీవల ఖమ్మంలో నిర్వహించిన ర్యాలీపై బీజేపీ ఘాటుగా స్పందించింది. జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో భాజపా నేతలు సోమవారం జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు సమర్పించారు. ఈ ర్యాలీలో పాఠశాల విద్యార్థులను అనుమతి లేకుండా పాల్గొనిపించడం, జాతీయ జెండాతో పాటు విదేశీ జెండాలను ఊపించడం, మతపరమైన భావజాలాన్ని పిల్లల మదిలో నింపే ప్రయత్నం చేయడం దేశ హితానికి విరుద్ధమని, నిర్వాహకులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కలెక్టర్కు అందజేసిన ఫిర్యాదులో, ఇటీవల జరిగిన ర్యాలీకి సంబంధించిన అన్ని సంఘటనలను బీజేపీ నేతలు వివరించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ, మానవత్వం పేరుతో ఓటు బ్యాంకు రాజకీయాలు ఆడటాన్ని ఖమ్మం ప్రజలు ఇక సహించబోరని హెచ్చరించారు. గాజా కోసం, పాలస్తీనా కోసం మీరు రోడ్లపై వేల ర్యాలీలు చేస్తారని, కానీ ఖమ్మం ప్రజల బాధలకు మాత్రం ఎప్పుడూ మౌనం వహిస్తున్నారని ఆయన మండిపడ్డారు. 2023లో కాల్వట్టులో జరిగిన దారుణాన్ని గుర్తు చేస్తూ, ఒక హిందూ యువకుడిని ముస్లిం దుండగులు పెట్రోల్ పోసి మంటగలిపి హతమార్చిన సంఘటనపై ఒక్క స్పందన కూడా రాలేదని, రెండు నెలల క్రితం రైల్వే స్టేషన్ వద్ద 50 మంది ముస్లిం యువకులు టీ స్టాల్ యజమానిపై దాడి చేసినప్పుడు కూడా ఎటువంటి ఆందోళన కనిపించలేదని ఆయన ప్రశ్నించారు. అదే సమయంలో గాజా కోసం రాత్రింబగళ్లు ర్యాలీలు, ప్రెస్ మీట్లు, మీడియా కవరేజీలు నిర్వహించగలిగితే, ఇక్కడి ప్రజల బాధలపై మౌనం ఎందుకు అనే ప్రశ్నకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సాయి గణేష్ నగర్ లవ్ జిహాద్ కేసు, తుమ్మలగడ్డలో మహిళలపై బెదిరింపులు, నరసింహ స్వామి ఆలయంలో దళిత మహిళపై వేధింపులు, ముష్టికుంట, కోడుమూరులో హిందూ మహిళలపై గంజాయి దాడులు %-% ఈ అన్నీ జరిగినా కూడా, మానవత్వం పేరుతో గొంతు విప్పిన వారంతా మౌనమే వహించారని ఆయన తీవ్రంగా విమర్శించారు. దేశ సైనికుల త్యాగాలను గుర్తు చేసే ఆపరేషన్ సింధూరు విజయోత్సవ ర్యాలీలో కూడా ఈ నేతలు కనబడకపోవడం వారి అసలు మనసును బహిర్గతం చేస్తోందని వ్యాఖ్యానించారు. కాశ్మీర్లో మతం పేరుతో 27 మంది హిందువులను ఉగ్రవాదులు హతమార్చిన ఘటనపై కూడా ఈ నాయకులు నోరు విప్పకపోవడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని కోటేశ్వరరావు పేర్కొన్నారు. పాకిస్తాన్కు మద్దతు ఇచ్చే పాలస్తీనాను సమర్థిస్తూ, మన దేశానికి సహాయం చేసిన ఇజ్రాయిల్ను విమర్శించడం దేశభక్తి కాదని ఆయన ఎద్దేవా చేశారు. ర్యాలీలో పాఠశాల విద్యార్థులను కిలోమీటర్ల తరబడి నడిపించడం, జాతీయ జెండాకు సమానంగా విదేశీ జెండాలను పట్టించడం, పిల్లలకు వేషధారణలు చేయించడం దేశ ప్రతిష్టకు మచ్చగించడమేనని ఆయన ఆరోపించారు. ముస్లిం ఓటు బ్యాంకును కాపాడేందుకు హిందూ బాధలపై మౌనం వహించే ఈ రాజకీయ మోసాన్ని ప్రజలు బహిర్గతం



చేస్తున్నారని స్పష్టం చేశారు. మతం చూసి మానవత్వం అమ్ముకునే ఈ మాయాజాలం ఇక చెల్లదని, జాతీయ సమస్యలపై మౌనం పాటిస్తూ, గాజా కోసం గొంతు విప్పడం ప్రజలతో మోసం చేయడమేనని ఆయన ఘాటు హెచ్చరిక జారీ చేశారు. అనంతరం ఖమ్మం నగర ఎసిపి రమణమూర్తికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంటేల విద్యాసాగర్, సన్నీ ఉదయ ప్రతాప్, దేవకి వాసుదేవరావు, నున్న రవికుమార్, అల్లిక అంజయ్య, మందడపు సుబ్బారావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, మందా సరస్వతి, గుత్తా వెంకటేశ్వర్లు,ఆర్ వి ఎస్ యాదవ్, ఈదుల భద్రం , వేల్పుల సుధాకర్, రజినీ రెడ్డి, శ్రీరామనేనిమణి, తదితరులు పాల్గొన్నారు.



## దొంగల కోటయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ తాతా మధు



**ఖమ్మం బ్యూరో, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** ఇటీవల అనారోగ్యంతో మరణించిన సీనియర్ సిపిఎం పార్టీ నాయకులు దొంగల కోటయ్య గారి చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుమారుడు దొంగల తిరుపతిరావుని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్. ఈ కార్యక్రమంలో నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, నాయకులు ముత్యాల వెంకటప్పారావు, తిరుమలాయపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న, మాజీ ఎంపీపీ తిరుపతిరావు, పైడిపల్లి సత్యనారాయణ, సిపిఎం పార్టీ నాయకులు విక్రం, నవీన్ రెడ్డి, కృష్ణయ్య, దొడ్డ కిషోర్, నవీన్, మరియు తదితరులు పాల్గొన్నారు

## బాక్సింగ్ రింగ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్





**కొత్తగూడెం, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీవైఎస్వో పరంధామ రెడ్డి ఆధ్వర్యంలో భద్రాద్రి జిల్లా బాక్సింగ్ సెక్రెటరీ మట్టపర్తి రమేష్ కృషితో స్థానిక కొత్తగూడెం సిఆర్ క్లబ్ లోని ఇండోర్ కోర్టులో నూతనంగా ఏర్పాటు చేసిన బాక్సింగ్ రింగ్ ను కొత్తగూడెం శాసనసభ్యు లు కూనంనేని సాంబశివరావు, కలెక్టర్ జితేష్ పాటిల్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సింగరేణి యాజమాన్యం బాక్సింగ్ రింగుకు ప్రత్యేక స్థలం ఏర్పాటు చేసినందుకు, వారిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే అర్చరి, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, స్విమ్మింగ్, ఇంకా అనేక క్రీడల్లో క్రీడాకారులు భద్రాద్రి జిల్లాకు రాష్ట్రస్థాయిలో పథకాలు సాధించి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని తెలిపారు. త్వరలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు స్టేడియం నిర్మాణం కొరకు సింగరేణి వారితో మాట్లాడి స్థల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. స్టేడియం కు సంబంధించిన ప్రత్యేక నిధులను కలెక్టర్ చొరవతో అన్ని అంగులు ఉన్న స్టేడియాన్ని నిర్మించాలని తెలిపారు. ఇక్కడ పోటీ తత్వం ఏర్పడిన, కోచులు వారి నైపుణ్యంతో భద్రాద్రి జిల్లా మంచి బాక్సర్లు తయారుచేసి, వారు ఉన్నత శిఖరాలకు అధిరోహించేలా బాక్సింగ్ క్రీడాకారులు తయారు చేయాలని వారు కోరారు, అప్పుడు వారి పేరుతో నూతన బాక్సింగ్ రింగును ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇక్కడ విచ్చేసిన ప్రతి ఒక్క క్రీడ సంఘాలకు, క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి వరక అజిత్**



**కొత్తగూడెం, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** పాల్వంచ పట్టణంలోని స్థానిక చంద్రా రాజేశ్వరరావు భవన్ లో నిర్వహించిన అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎస్.కె షాహిద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ.. రేపు ఆగస్టు 12వ 89 వసంతాలు పూర్తి చేసుకుని 90 వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలంలో ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించాలని కోరారు. ఆగస్టు 12, 1936 నా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నో నగరంలోని బెనారస్ విశ్వవిద్యాలయంలో పాతీల్లాలోనే పిడికిలి బిగించి చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదిస్తూ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న మొట్టమొదటి ఈ దేశ విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. నాటి నుండి నేటి వరకు విద్యారంగా సమస్యలపై వాటి పరిష్కారాలకై సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ ఎంతోమంది విద్యార్థి అమర వీరుల త్యాగాలతో ఎరుపెక్కిన ఏఐఎస్ఎఫ్ జెండాను విద్యార్థులందరూ హక్కునా చేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఎస్.కె షాహిద్, గుండాల సుజన, గుగులోత్ వంశీ, వినయ, పవన్ సాయి, నాగేంద్ర బాబు, బత్తుల సాయి, రాజ్ కమల్, శ్రీకాంత్, మహేష్, రవి, వెంకటేష్, సునీల్, యోగి, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## సర్వజ్ఞ విద్యార్థుల జయభేరి

**క్రికెట్ అండర్-14 ట్రోఫీ కైవసం**



**ఖమ్మం టౌన్, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** ఖమ్మం పట్టణం వీడియోస్ కాలనీ నందు గల ప్రముఖ విద్యాసంస్థ సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు క్రీడలలో కూడా తాము ఏ మాత్రం తీసిపోమని నిరూపిస్తూ, క్రీడా స్ఫూర్తిని చాటిచెప్పి, అండర్-14 క్రికెట్ జట్టు అద్భుతమైన ప్రతిభ కనబరిచి, రాజీవ్ గాంధీ మెమోరియల్ క్రికెట్ ట్రోఫీ అండర్-14లో విజేతలుగా నిలిచారు. ఆగస్టు 5 నుంచి 8 వరకు కొత్తగూడెం జిల్లాలో జరిగిన ఈ టోర్నమెంట్లో, తమ అద్భుతమైన ప్రతిభతో మొదటి స్థానాన్ని కైవసం చేసుకొన్నారు. ఈ విజయం పాఠశాల కీర్తిని మరింత పెంచింది. క్రీడల్లో విద్యార్థులు చూపిన ప్రతిభను, క్రమశిక్షణను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబరచిన 6 గురు క్రీడాకారులను జాతీయ స్థాయికి ఎంపిక చేయటం తమకు ఎంతో గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ విద్యార్థులకు పతకాలను అందజేసి, వారిని అభినందించారు. వారి క్రమశిక్షణ, ఆటతీరును కొనియాడి, భవిష్యత్తులోనూ ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడలతో పాటు వివిధ రంగాలలో కూడా ఎల్లప్పుడూ ముందంజలో ఉండాలని, దీర్ఘమైన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఎంతో గొప్పగా తెలియజేశారు. ఈ విజయం సర్వజ్ఞ విద్యార్థుల పాఠశాలకు, కోచ్లకు, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచింది. ఈ విజయం భవిష్యత్తులో ఇతర విద్యార్థులకు కూడా క్రీడల్లో రాణించడానికి ప్రేరణగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## ప్రకృతి హరిత దీక్షురాలు నైనిక రజువాను అభినందించిన ఎస్పీ

**ఎస్పీకి మొక్కను అందించిన నైనిక రజువా, మొక్కల రాజశేఖర్**



**కొత్తగూడెం, 11 ఆగష్టు (కెరటం న్యూస్):** ప్రకృతి హరిత దీక్షలో భాగంగా వందలాది మొక్కలు నాటి, ప్రముఖులకి బొకే బదులు మొక్కని అందించి శుభాకాంక్షలు తెలుపుతూ.. వివిధ సభలు, సమావేశాలలో పాల్గొన్న అతిథులకి పచ్చని మొక్కలు ఇచ్చి స్వాగతం పలుకుతూ.. పర్యావరణ పరిరక్షణకు విశేష కృషి చేస్తున్న ప్రకృతి హరిత దీక్షురాలు, కొత్తగూడెం సెయింట్ మేరీస్ పాఠశాల 6వ తరగతి విద్యార్థిని నైనిక రజువాను జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం గ్రీన్ మోటార్ వెహికిల్ గార్డెన్ వ్యవస్థాపకులు, ప్రకృతి ప్రేమికులు, సింగరేణియన్ మొక్కల రాజశేఖర్తో కలిసి నైనిక రజువా సోమవారం జిల్లా ఎస్పీని కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా నైనికను ఎస్పీ పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాన మంత్రి శ్రీకారం చుట్టిన 'ఏక్ పేడ్ మాకే నామ్' కార్యక్రమం నుంచి ప్రేరణ పొంది 2024 నుంచి పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో మొక్కల రాజశేఖర్ సహకారంతో మొక్కలు నాటడం, గింజలు సేకరించడం, నాటడం, కాటన్ బ్యాగులు వాడాలని, స్టీలు బాటిల్ ప్రకృతి సంబంధిత బాటిల్స్ లలో నీరు తాగాలని, వన్యప్రాణుల రక్షణ కొరకు కృషి చేస్తున్నానని ఈ ప్రకృతి సేవ కార్యక్రమాలను చేపడుతున్నట్లు నైనిక ఎస్పీకి వివరించింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో చిన్న నాటి నుంచే భాగస్వామ్యం కావడం ఆదర్శనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలను అందరూ ప్రోత్సహించాలని సూచించారు. భవిష్యత్తులో నైనిక రజువా చేపట్టే కార్యక్రమాలకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. చిన్నారులకి, పెద్దవారికి ప్రకృతి హరిత దీక్ష ఇచ్చి అందరూ ప్రకృతి సేవలు చేయుటకు కృషి చేస్తున్న ప్రకృతి ప్రేమికుడు కె ఎన్ రాజశేఖర్ ను జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజ్ ప్రత్యేకంగా అభినందించారు.